


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

మంగళవారం | 16 డిసెంబర్ 2025

పేజీలు 8




# ఒంటిమిట్టలో గంగమ్మకు జల హారతి

-చెరువు అలుగు వద్ద జల హారతి ఇచ్చిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

2లో

-వ్యవసాయానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత





# మదనపల్లి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.18 కోట్లు మంజూరు

- అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి వెల్లడి

- మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు సోమవారం మదనపల్లెకి విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా మంత్రికి స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా శాలువా,పూలమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం 18 కోట్ల రూపాయలు నిధులను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. వారంలో పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మదనపల్లి పట్టణంలోని సిటిఎం రోడ్డు అభివృద్ధి కోసం 3 కోట్ల

మిగతా 2లో

# కోటి సంతకాల ర్యాలీ గ్రాండ్ సక్సెస్

-ఉద్యమ జ్వాలలతో దద్దరిల్లిన రాయచోటి -జనసంద్రమైన రాయచోటి

-మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాగర్జన

-వైద్యవిద్యను కాపాడుకు నేందుకు కదం తొక్కిన ప్రజలు

-కోటి సంతకాల పత్రాలను నింపిన వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మెడికల్ కళాశాలలను పిపిపి పేరుతో ప్రైవేటీకరించే చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం అన్నమయ్య జిల్లాలో మహెూద్య మంగా మారింది. పేదల

మిగతా 2లో






# రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్జీటీ నోటీసులు

**రాజంపేట,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని తాళ్లపాక చెరువు కబ్జాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. రాజంపేట శివార్లలోని బోయినపల్లి వద్దనున్న అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తాళ్లపాక చెరువును కబ్జా చేసిందని సీనియర్ జర్నలిస్టు ఆకేపాటి శివశంకర్ రెడ్డి వేసిన కేసును గ్రీన్ ట్రిబ్యునల్ ఈ నెల 5వ తేదీ విచారణకు స్వీకరించింది. అందులో భాగంగా రెవెన్యూ, పర్యావర ణం విభాగాల ప్రిన్సిపల్ సెక్రటరీలతో పాటు అన్నమయ్య కలెక్టరుకు, యూనివర్సిటీ యాజమాన్యానికి నోటీసులు పంపి కౌంటర్ వేయడానికి ఆరు వారాలు గడువిచ్చింది.

# రైతు ఇంట సరస్వతీ పుత్రికలు

-బిడ్డలకు అండగా తల్లిదండ్రులు

**చిట్వేలి, మేజర్ న్యూస్:** ఈ అమ్మాయి ఇంత దారాళంగా ఇంగ్లీషు మాట్లాడుతుంది, ఏ ఊటీలోనో, కేరళలోనూ చదివి ఉంటుంది అని అనుకుంటే మాత్రం పొరపాటే ఈ అమ్మాయి చదివింది అన్నమయ్య జిల్లా చిట్వేలి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో... అవక్కాయ్యరా పూర్తి కథనం..చిట్వేలి బ్రాహ్మణ వీధిలో వెలసిన సరస్వతీపుత్రికలు తండ్రి పేరు చెంజి మనోహర, తల్లి విజయ, ముగ్గురు సంతానం నవీన, భార్గవి, బాలాజీ, ఈ ముగ్గురు చదివింది చిట్వేల్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలోనే..! పుట్టింది కుటుంబంలో,చదివింది ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగం అమెరికన్ కంపెనీలో, నవీన ,చిన్నప్పటి నుండి చదువులలో దిట్టా,



పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటింది.,తన సోదరికి తమ్ముడికి చదువు పట్ల బాగా ప్రోత్సాహం అందించేది. కరోనా విపత్తు సమయంలో రెండు సంవత్సరాల పాటు విద్యకు అంతరాయం. కొన్నాళ్ళు వాలంటీర్ ఉద్యోగం, మరలా కరస్పాండెంట్స్ ద్వారా విద్య కొన సాగించి ఇంటర్ పూర్తి, తలక్క చెల్లెలు ఇద్దరు కలిసి డిగ్రీ తిరుపతిలోని ఓ కళాశాలలో ఒకేసారి పూర్తిచేసి, ఇప్పుడు అమెరికన్ కంపెనీలో సైబర్ విభాగంలో ఉద్యోగం సాధించి ప్రైవేటుగా ఎంబీఏ చదువుతున్నారు. వీరి తమ్ముడు మధురైలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. చిన్ననాటి నుండి ఆ పిల్లలకు చదువుపై ఉన్న మక్కువ చూసి తండ్రి చెంజి మనోహర ఎంత కష్టమైనా సరే వీరికి

మిగతా 2లో

## వైసీపీకి 11 సీట్లు ఎలా వచ్చాయన్నదానిపై కోటి సంతకాలు చేయించాలి

**-ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి. నాగేంద్ర నాయుడు**




**రామాపురం, మేజర్ న్యూస్:** 151నుంచి 11 కు ఎందుకు దిగజారిపోయింది ఆత్మ పరిశీలన చేసుకోవాలని సోమవారం రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐటీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి. నాగేంద్ర నాయుడు మాట్లాడుతూ... వైసీపీ కోటి సంతకాల సేకరణ, ర్యాలీలు చేయాల్సింది పీపీపీ విధానంపై కాదు. 2024 ఎన్నికల్లో ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు ప్రజలు దింపేశారో దానిపై కోటి సంతకాలు సేకరించాలి అని అన్నారు. ప్రజలు వైసీపీకి కనీసం ప్రధాన ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా ఎందుకు చేశారో దానికి వైసీపీ కోటి సంతకాలు సేకరించాలి అని అన్నారు.వైసీపీ నాయకులను ప్రజలు ఎందుకు చిత్తుచిత్తుగా ఓడించారో దానికి కోటి సంతకాలు సేకరించాలి అని ఏద్దేవా చేశారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. అభివృద్ధి పనులు ఆపేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు.యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు.రైతులు, మహిళలు, పేదలు వైసీపీ ప్రభుత్వం వల్ల తీవ్రంగా నష్టపోయారు అని మండి పడ్డారు.ఇవన్నీ మర్చిపోయి ఇప్పుడు సంతకాల పేరుతో నాటకం ఆడడం అంటే ఈ వైసీపీ ప్రజలను మోసం చేయడమే అని అన్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై ఒక్కరోజు కూడా రోడ్డెక్కని వైసీపీ నాయకులు, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక నాటకీయ ఉద్యమాలు చేయడం హాస్యాస్పదంగా ఉంది అని అన్నారు.ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం వల్ల వైసీపీ వైఫల్యాలు మరింత బహిర్గతమవుతున్నాయి అని అన్నారు.కోటి సంతకాలు అనే డ్రామాలతో కాదు ఎమీ వైసీపీ ప్రభుత్వంలో చేసిన మీ అక్రమాలే మీ వైసీపీ పాలనకు సర్టిఫికేట్ అని అన్నారు.రాష్ట్రాన్ని వైసీపీ కుంటుపెట్టిన చరిత్రను ప్రజలు మరిచిపోలేదు. ప్రజలు అన్నీ చూస్తున్నారు అని వాపోయారు.వైసీపీ నాయకత్వం ముందుగా తమ పాలనలో చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి అని డిమాండ్ చేశారు.

## సోమశిల ప్రాజెక్టు మునక ప్రజలు పరిహారం కోసం అర్జీలు ఇవ్వండి : తహసిల్దార్ జి. ఆమరేశ్వరి



**నందలూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి కడప జిల్లా లోని నందలూరు మండలం లో గల సోమశిల ప్రాజెక్టు మునక ప్రాంత ప్రజలు తమకు పరిహారంబండలేదని కొంత మంది హై కోర్టు ను ఆశ్రయించారు, పరిశీలించిన హైకోర్టు ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల ప్రకారం నందలూరు లోని పొత్తపీ, కొమ్ముూరు, కొనాపురం, తిమ్మరచుపల్లి, కిచ్చంపేట, తాలవరం, చాపరవారిపల్లి కొత్తపల్లి, వెంకటరాజంపేట మంజారా(తిమ్మరాచపల్లి), రామమాంబాపురం, జంగలాపల్లి, లింగాల పల్లి, వెంకట రాజంపేట (మజార) కోణాపురం, ఎగువరాచపల్లి మెదలగు గ్రామాలు చెందిన వారు నేటి నుండి రెండు రోజులుగా పాటు అర్జీలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ జి. ఆమరేశ్వరి తెలిపారు. నేడు సచివాలయం (16-12-2025) , బుదవారం, గురు వారం 17,18, తేదీల్లో మండల తహసీల్దార్ కార్యాలయం లో తమ ఆధార్ కార్డు నకలు, అవార్డు నకలు, బ్యాంక్ పాస్ బుక్ నకలు, రైస్ కార్డు తీసుకొని వచ్చి సమర్పించాలని తెలియజేశారు.

## శివ శ్రీనివాస రావు ను కలిసిన జిల్లా జనసేనా నాయకుడు



**నందలూరు మేజర్ న్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామింగ్ నిర్వహణ కమిటీ చైర్మెన్ అయిన కళ్యాణం శివ శ్రీనివాస రావు ను సోమవారం మర్యాద పూర్వకంగా ఉమ్మడి కడప జిల్లా జనసేన కార్యనిర్వహణ కార్యదర్శి గురివిగారి వాసు కలవడం జరిగింది. శివ శ్రీనివాస రావు నూతనం గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భాద్యతలు తీసుకున్న నేపథ్యంలో అయకు శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇరువురు జిల్లా లోని పార్టీ కార్యకలాపాలపై చర్చించుకోవడం జరిగిందనీ అన్నారు.




## రాజంపేట కేంద్రసాధన కోసం నిరసనకారులతో నిరసన తెలుపుతున్న ప్రభుత్వ విప్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణం లోని రాజంపేట కేంద్ర సాధన కోసం మోకాళ్ళపై కూర్చొని నిరసనకారులతో కలిసి నిరసన తెలియజేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు ముక్కా వరలక్ష్మి. రాజంపేట కేంద్ర సాధన కోసం శాంతియుతంగా సాగిన నిరసన కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పిల్లల అన్నమయ్య వేషధారణ అన్నమయ్య వేషధారణతో నిరసన ర్యాలీ, రాజంపేట కేంద్ర డిమాండ్‌కు మద్దతునిస్తూ నిరసనలో పాల్గొన్న అరవ శ్రీధర్ , వరలక్ష్మి. అన్నమయ్య జిల్లా రాజంపేట కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో ఈనాడు నిర్వహించిన నిరసన కార్యక్రమం రైల్వే కోడూరు పట్టణంలో శాంతియుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జేఏసీ నాయకులతో, పిల్లలతో కలిసి మోకాళ్లపై కూర్చొని రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్‌కు మద్దతుగా తమ వంతు నిరసన తెలిపారు. రాజంపేటకు ఉన్న చారిత్రక, భౌగోళిక ప్రాధాన్యతను గుర్తించి జిల్లా కేంద్ర హెూదా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో అన్నమయ్య వేషధారణలో పాల్గొన్న చిన్నారులు రాజంపేట విశిష్టతను చాటిచెప్పేలా నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని రాజంపేట కేంద్ర సాధన ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నిరసన ర్యాలీలో భాగంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్ , కాలేజ్ విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.



## జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ వినతికి స్పందించిన ఆర్టీసీ డియం



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలో గతంలో నడిచిన నందలూరు రాజంపేట (ఆర్.ఎస్) మధ్య బస్సు సేవలు నిలిపివేయడంతో స్థానిక ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నందలూరు ప్రాంత ప్రజల సమస్యలను గుర్తించిన స్థానిక బీజేపీ పార్టీ నాయకులు రాచూరి మురళి, వీరబల్లి జయ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ మెహర్ ఖాన్, హ్యూమన్ రైట్స్ ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ డేవిడ్ కళ్యాణి రాజు కలిసి ఈ బస్సు సేవలను తిరిగి పునరుద్ధరించాలని బీజేపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ ని కోరారు, వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సాయి లోకేష్ వెంటనే ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన రాజంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవి లత సమస్యపై స్పందిస్తూ, టంగుటూరు%-%రాజంపేట రూట్ బస్సును నందలూరు ఆర్.ఎస్ రోడ్డు మీదుగా నడిపేలా ఆర్టీసీ అధికారులకు సూచనలు జారీ చేశారు. దీంతో ప్రజలకు, ఉద్యోగస్తులకు, ముఖ్యంగా రాజంపేటలో విద్య ఆభ్యసిస్తున్న కాలేజీ మరియు స్కూల్ విద్యార్థులకు ఈ బస్సు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఉదయం 8 గంటల సమయంలో నందలూరు ఆర్.ఎస్ రోడ్డు ఆర్ %డ% బి బంగ్లా నుండి ఈ బస్సు రాజంపేటకు ప్రయాణించే వారికి అందుబాటులో ఉంటుందని ఎన్డీఏ నాయకులు తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు అరవపల్లి ఆర్,అండ్,బి బంగ్లా వద్ద రావడం జరిగింది. బస్సు డైవరు మరియు కండక్టర్ ను కూటమి నాయకులు మిఠాయి పంచి శాలువాతో సత్కరించారు. నందలూరు ప్రజల చిరకాల సమస్యను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ కి మరియు డిపో మేనేజర్ మాధవి లత కి స్థానిక నాయకులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయంతో నందలూరు మండల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రభుత్వం వడ్డెర్లకిచ్చిన ఎస్టీ హామీ నెరవేర్చాలి

**-మేధావుల ఫోరం కన్వీనర్ జీవానందం**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వడ్డెర జాతి 1952 వరకు ఎస్టీ 1976 వరకూ డిఎస్టీ రిజర్వేషన్ పొందిందని మేధావుల ఫోరం కన్వీనర్ జీవానందం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకూ బి.సిగా కొనసాగుతోంది. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతుల సవరణ చట్టం 1976 ద్వారా లంబాడీ, యానాది,ఎరుకల జాతులను ఎస్టీ జాబితాలో చేర్చారన్నారు. అదే సమయంలో ఇదే జాతుల జాబితాలోఉన్న వడ్డెరల ఎస్టీ డిమాండ్ మాత్రం అరణ్య రోదనగానే మిగిలి పోయిందన్నారు. విముక్త సంచార జాతులలో 39 కులాలు ( 32 కులాలు బిసి-ఎలో) ఉన్నాయి. వీరి జీవితాలను మెరుగు పరచడానికి ఉద్దేశించి ప్రభుత్వం నియమించిన కమిషన్ల లో బిందేశ్వరి ప్రసాద్ కమిషన్ తన నివేదికలో వృతికులాల్లో కొన్ని అంటరాని తనంతో పీడింపబడుతూ, తీవ్ర ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతికాంశాలలోనేగాక విద్య,ఉపాధి, ఉద్యోగావకాశాలలో తీవ్ర వెనుకబాటు తనానికి గురయ్యాయని పేర్కొందన్నారు. తెలు గురాష్ట్రాల్లో నేటికీ చట్టసభల్లో కనీస ప్రవేశం లేక పోవడమే ఆజాతుల వెనుక బాటు తనాన్ని సూచిస్తోందని పేర్కొంది. రాజకీయ ఎదుగుదలతో బాటు గుర్తింపు గల ఉద్యోగాలు సాధించు కోలేక వారి హక్కుల కోసం పోరాడి సాధించుకోలేని మౌన జాతులుగా మిగిలిపోయాయని, వాటిని ఎస్టీలో చేర్చాలని సూచించింది. యు.పి.ఎ హయాంలో కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ బాలకృష్ణ రేణకే అధ్యక్షతన వేసిన కమిషన్ కూడా సంచార విముక్త జాతులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తే తప్ప వారి జీవన స్థితి గతుల్లో మార్పు ఆశించలేమని సూచించింది.ఎన్డీఏ ప్రభుత్వం నియమించిన బికురాంజీ ఇదాతే కమిషన్ 2024 జనవరిలో సమర్పించిన నివేదికలో విముక్త సంచార,అర్ధసంచార,ఆదిమ జాతులకోసం శాశ్వత కమిషన్ ఏర్పాటు చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989కి షెడ్యూల్ 3ను చేర్చి చట్ట పరమైన,రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించాలని సిఫార్సు చేసింది. ఈ కమిషన్లు ఇచ్చిన సిఫార్సులు కేవలం నివేదికలకే పరిమితమయ్యాయి తప్ప అమలుకు నోచుకోలేదు. ప్రముఖ రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు వడ్డెర్లకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తామని హామీ నివ్వడం, గెలిచిన తర్వాత విస్మరించడం పరిపాటైపోయింది.వడ్డెరలు కోల్పోయిన హక్కులసాధన ఎస్టీ తోనే సాధ్యం అన్నారు.

# ఉద్యమానికి కొత్త దిశ

### సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలను తల్లి లాంటి కడపలోనే కొనసాగించాలి



**సిద్ధవటం, మేజర్‌న్యూస్ :** సిద్ధవటంలో సోమవారం నిర్వహించిన సిద్ధవటం – ఒంటిమిట్ట జేఏసీల సంయుక్త సమావేశం ఉద్యమానికి స్పష్టమైన దిశను నిర్దేశించింది. మండలాల విభజన పేరుతో సాగుతున్న నిర్ణయాలు కేవలం పరిపాలనా మార్పులు కాదని, అవి కడప జిల్లా అస్తిత్వానికే సవాల్‌గా మారుతున్నాయని ఈ సమావేశం ఏకగ్రీవంగా తేల్చింది. భవిష్యత్తులో ఉద్యమాన్ని విడివిడిగా కాకుండా ఉమ్మడిగా, సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాలని జేఏసీలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా ఒంటిమిట్ట జేఏసీ కన్వీనర్ రామదాసు మాట్లాడుతూ, "ఇది కొన్ని గ్రామాల సమస్యగా చూడడం పొరపాటు. ఇది కడప జిల్లాకు సంబంధించిన అస్తిత్వ పోరాటం. నీటి హక్కులు, చరిత్ర, ప్రజల జీవితం మీద జరుగుతున్న ఈ ప్రయోగాన్ని మేం సహించం. ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి" అని స్పష్టంగా హెచ్చరించారు. ప్రజల అభిప్రాయం లేకుండా తీసుకునే ఏ నిర్ణయమైనా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. అలాగే సిద్ధవటం జేఏసీ కన్వీనర్ నారాయణ, రాజగోపాలయ్య, వెంకట సుబ్బయ్య, అనిల్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ, "లింగంపల్లి వాటర్ స్కీం కడప నగరానికి ప్రాణాధారం. దానిని వేరే జిల్లా ఆధీనంలోకి ఇవ్వడం అంటే కడప గొంతు నులిమినట్టే. సిద్ధవటం కడపలోనే కొనసాగాలి. దీనిపై ఎలాంటి రాజీ ఉండదు" అని తేల్చిచెప్పారు. నీటి వనరులపై హక్కులు కోల్పోతే రాబోయే తరాలు తీవ్రంగా నష్టపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఇది గీతల విషయం కాదని, గుండె చీల్చే నిర్ణయం అని పేర్కొన్నారు. ప్రజల జీవితాలను ప్రభావితం చేసే అంశాల్లో ప్రజాభిప్రాయం తీసుకోకుండా నిర్ణయాలు తీసుకుంటే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే ఉద్యమాన్ని మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో మరో ముఖ్యమైన అంశంగా ఒంటిమిట్ట కోదండ రామాలయం అంశం కూడా చర్చకు వచ్చింది. ఈ ఆలయం కేవలం ఒంటిమిట్టకే కాదు, కడప జిల్లాకే గర్వకారణం అని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయానికి ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు కడప జిల్లా ప్రతిష్ఠను రాష్ట్రవ్యాప్తంగా చాటుతున్నాయని గుర్తు చేశారు. అలాంటి ఆలయాన్ని పరిపాలనా మార్పుల వల్ల వేరే జిల్లా పరిధిలోకి నెట్టడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. సంయుక్త సమావేశంలో భవిష్యత్తు ఉమ్మడి కార్యాచరణను కూడా ఖరారు చేశారు. గడపగడపకు ఉద్యమాన్ని విస్తరించడం, అన్ని గ్రామాల్లో అవగాహన సభలు నిర్వహించడం, ప్రభుత్వం వద్దకు వినతిపత్రాల వెల్లువగా అందించడం, శాంతియుతంగా ఉద్యమ తీవ్రతను క్రమంగా పెంచడం, త్వరలో మరో





సంయుక్త సమావేశం నిర్వహించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పరిస్థితి కోరితే జిల్లా వ్యాప్త ఉద్యమానికి కూడా సిద్ధంగా ఉండాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సిద్ధవటం–ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలని, ఈ మార్పు ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజాభిప్రాయం సేకరించాలని, అలాగేలింగంపల్లి వాటర్ స్కీంను రక్షిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఈ ఉద్యమం మండలాలకే పరిమితం కాకుండా జిల్లా నలుమూలల నుంచి ప్రశ్నించే గళంగా మారుతుందని జేఏసీలు హెచ్చరించాయి. సంయుక్త సమావేశం అనంతరం జేఏసీ సభ్యులు సిద్ధవటంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావాన్ని ప్రకటించారు ఈ కార్యక్రమంలో రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు సిద్ధవటం సర్పంచ్‌నాగరాణి డ్వాక్రా మహిళలు, సంఘీభావం తెలిపిన వారు సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దశరథ రామానాయుడు, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి,సుబ్రమణ్యం,శ్రీసాయివిద్యాసంస్థల వ్యవస్థాపకులువెంకటసుబ్బయ్య ,శ్రీనలంద స్కూల్ కరస్పాండెంట్‌వెంకటసుబ్బయ్య, పెద్దపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ప్రతినిధి నాగమ్ నరసింహారెడ్డి ఒంటిమిట్ట జేఏసీ సీనియర్ జర్నలిస్ట్ సుబ్బరామయ్య, మురళి, రాజు, గంగిరెడ్డి, భాను, బీసీ సిద్ధయ్య, రమణ, మల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ విజయ భాస్కర్ పై దాడి హేయమైన చర్య

### విజయభాస్కర్‌ను పరామర్శించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్:**
టిడిపి వర్గీయుల దాడిలో తీవ్రంగా గాయపడిన వైఎస్ఆర్‌సీపీ బీసీ నాయకుడు విజయ భాస్కర్‌ను సోమవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పరామర్శించారు. రాయచోటి ఎన్‌జీఓ కాలనీలో ఉన్న విజయభాస్కర్ నివాసానికి చేరుకునీ, దాడి జరిగిన పరిణామాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విజయభాస్కర్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన వారు, ఆయనపై జరిగిన దాడిని హేయమైనది, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైనదన్నారు. ఇలాంటి రాజకీయ హింసను టిడిపి నాయకత్వం అరికట్టాలని కోరారు. ఎలాంటి పరిస్థితులలోనైనా కార్యకర్తలకు ఎల్లవేళలా వైఎస్ఆర్ సీపీ పార్టీ అండగా నిలుస్తుందని, భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని విజయ భాస్కర్‌కు భరోసా ఇచ్చారు రమేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో రామాపురం జడ్పిటిసి రమణ. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆర్లసుబ్బయ్య, ట్రేడ్ రాష్ట్ర కార్యదర్శి యూనియన్ చిన్న సంజీవయ్య, , బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, రాష్ట్ర పబ్లిక్ సిటీ సెక్రెటరీ రమణ గౌడ్. జిల్లా ఆర్గనేజర్ సెక్రటరీ



సుగవాసి శ్యాం కుమార్. జిల్లా టూరిజం కౌన్సిలర్ నెంబర్ కొత్తిమీర ప్రసాద్. సోషల్ మీడియా నాయకులుసురేష్ కుమార్ రెడ్డి. రైతు ఖాదరవాషా. సాయి. సురేష్. బీసీనాయకులుబొమ్మిశెట్టి వెంకట రమణ. అమీర్ భాష. రామానుజులు. రెడ్డి శేఖర. వెంకటేష్. జూలు. మస్తాన్. పలువురు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతికి ఘనంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** కోడూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మి.తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే లక్ష్యంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు. ఆయన త్యాగమే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి బీజం వేసి, తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న ఆయన విగ్రహానికి లిప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ "తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడిగా పొట్టి శ్రీరాములుఆయనత్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, యువత ఆయన ఆత్మబలిదానాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ముందుకు సాగాలని" అన్నారు. ముక్కా



వరలక్ష్మి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగుజాతికిదిశానిర్దేశంచేసినగొప్ప అధ్యాయమని అన్నారు. ఆయన ఆత్మబలిదానం వల్లే మనకు రాష్ట్రగుర్తింపు లభించిందని, ప్రతి తరం ఆయనను స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు

## రాజంపేట పాత బస్టాండ్‌లో ప్రజాగర్జన



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సోమవారం జేఏసీ నాయకులు సోమవారం సమావేశమయ్యారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాజంపేట జిల్లాకేంద్రం కోసం రాజంపేట, రైల్వే కోడూరు నియోజక వర్గాల్లోని రాజంపేట నందలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేల్, ఓబులవారిపల్లె, రైల్వే కోడూరు మండలాల ప్రజలతో కలసి ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రాజంపేట జిల్లా కేంద్రం కు హామీ ఇచ్చిన ప్రదేశం రాజంపేట పాత బస్టాండ్ నందు అన్నీ వర్గాల సంఘాల, ప్రజలతో ఆల్ పార్టీస్ తో ప్రజా గర్జన కార్యక్రమము చేస్తున్నట్లు రాజంపేట జిల్లా కేంద్రం సాధన సమితి తెలియజేశారు. అలాగే ఈ ప్రజా గర్జనకు రాజంపేట, రైల్వే కోడూరు నియోజక వర్గాల అన్ని మండలాల జేఏసీ నాయకులు, అన్నీ పార్టీల నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలతో శుక్రవారం ఉదయం 10 గంటలకు వారి ప్రాంతాల నుంచి వచ్చి పట్టణంలో ర్యాలీగా చేరుకొని ముఖ్యమంత్రి కి తెలిచేలా , జిల్లా కేంద్రం సాకారం చేసుకొనేందుకు అందరూ ముందుండి ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జిల్లా కేంద్రం సాధన సమితి సభ్యులు పూల భాస్కర్, అబ్బూరి ప్రభాకర్ నాయుడు, టి. లక్ష్మీ నారాయణ, చిట్వేల్ రవి కుమార్ అబూబాకర్, రాజశేఖర్ నాయక్, చల్లా సుధాకర్,నీలి ఈశ్వరయ్య, డి ఎస్ రావు,డాక్టర్‌నవీన్,చెంగయ్యనాయుడు, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకు కళాశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని సుంకు ఉషా గౌతమి జూనియర్ కళాశాల నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజునాథ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి,ప్రాణాలర్పించి,అమరజీవి అయిన మహాపురుషుడు అని కొనియాడారు. తెలుగు భాష మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేసి భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయ్యాడన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము,అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేశారన్నారు. పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల నిర్వహణపై అవగాహన

**పీలేరు మేజర్‌న్యూస్ :** విద్యుత్ శాఖ పీలేరు డివిజన్ ఎక్సిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్ రెడ్డి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల నిర్వహణ పై అవగాహనకార్యక్రమంసోమవారంపీలేరువిద్యుత్‌శాఖడివిజన్ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ పీలేరు డివిజన్ లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు పై అవగాహన కల్పిస్తున్న విషయంపై చర్చించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యుత్ పొదుపు చేయడం వలన భావి తరాలకు ఎంత ఉపయోగమో విద్యార్థులకుఅవగాహనకల్పించాలన్నారు. అదేవిధంగాసూర్యఘర్ ఉపయోగం గురి ంచి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పీలేరు అర్బన్, రూరల్ ఏఈ లు ఖాదర్ ఇలాహి, రామమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.



# పంటలకు పెట్టుబడి పెట్టి అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

■ కలుపుకు కొట్టే మందే అతనికి శాపంగా మారింది ■ 30 లక్షల అప్పుల బాధ ఆ కుటుంబానికి తీరని రోదన



**చిట్వేలి,మేజర్ న్యూస్ :** పంటలు పండక పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల బాధతో చితికిపోయిన రైతు ఏదోటి సుబ్బరాయుడు ,48 సంవత్సరాలు నిండకముందే అరటి చెట్ల మధ్యన మొలిచే పిచ్చి మొక్కలను తొలగించే గడ్డి మందు అతనికి శాపంగా మారింది. అన్నమయ్య జిల్లా, చిట్వేలి, మండల పరిధిలోని జెట్టి వారి పల్లె, గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం, రాత్రి ఆ గ్రామమంతా శోకసముద్రంలో మునిగి తేలింది. ప్రతి ఇంట్లో రైతు కంట కన్నీరు కార్చారు. అదే గ్రామంలో నివాసముంటున్న ఏదోటి వెంకట సుబ్బయ్య కుమారుడు ఏదోటి సుబ్బరాయుడు, అతని కున్న మూడు ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగించేవాడు అతనికి భార్య సుభాషిని, 11 సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ఈ నేపథ్యంలో జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశమైన కువైట్ కు వెళ్లాడు, అక్కడ సుమారు నాలుగు సంవత్సరాలు పనిచేశాడు తగిన విధంగా కష్టానికి తగ్గ ఫలితం లేకపోవడంతో తిరిగి సొంత ఊరికి వచ్చి వ్యవసాయాన్ని మొదలుపెట్టాడు. ఆ వ్యవసాయానికి ఆయన భార్య అండగా నిలిచింది. తనకున్న మూడు ఎకరాల పొలము కాక అదే గ్రామంలో 13 ఎకరాలు కౌలుకు తీసుకొని మరి ఏడు సంవత్సరాల నుండి వ్యవసాయం చేయడం మొదలుపెట్టారు. కౌలుకు తీసుకున్న పొలాలలో బొప్పాయి, అరటి, దోస, కర్బూజా, వంటి పంటలను పండిస్తూ వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆ కుటుంబానికి ఒక వైపు ప్రకృతి సహకరించకపోవడం మరోవైపు పంటలు పండక పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక వ్యవసాయం కొరకు ఎక్కడెక్కడను అప్పులు చేసి మరీ వ్యవసాయం చేశారు. ఈ నేపథ్యంలో వడ్డీలకు తెచ్చుకుని పంటను సాగు చేసినా రైతుకు నష్టాలే తప్ప ఎక్కడ గాని ఆదాయాన్ని చూడకపోవడంతో అప్పుల బాధతో ఆ రైతు ఏమి చేయాలో తోచక తను పండించిన పంటచేలోనే గడ్డి మందు తాగి ఆదివారం, 8 గంటల సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. హటావుటీనా ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిసిన విషయం ఆ గ్రామంలో తెలియడంతో గ్రామమంతా ప్రతి రైతు ఇంట శోకంలో పడ్డారు. హటావుటిన తిరుపతికి మెరుగైన వైద్యం కోసం తీసుకు వెళుతుండగా ఆ రైతు ప్రాణాలు విడిచాడు. 20 లక్షలు అసలు ఉండగా వడ్డీ రూపంలో అదనంగా 10 లక్షలు ఆ రైతుకు భారంగా మారింది. గత ఐదు సంవత్సరాల నుండి ఏ పంట వేసిన చేతికి రాని పంట వేధిస్తుంటే ఆరా కోరా పంట కు గిట్టుబాటు ధర లేక రైతు చితికి పోతున్నాడు. భార్యకు ఉన్న కాస్తో కూస్తో బంగారాన్ని కూడా నిలువునా అమ్మకానికి పెట్టి వ్యవసాయం చేశారు. ఆఖరికి అప్పుల బాధ ప్రాణాలపైకి తెస్తుందని తెలియక భూమినే నమ్ముకుని జీవిస్తున్న ఏదోటి సుబ్బరాయుడు, అప్పుల ఊబిలో నుండి బయట పడలేక పండిన పంటలకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఏడు సంవత్సరాల పాటు సతమతమయ్యాడు. ఒకవైపు అప్పుల వారు అడుగుతున్న



వారికి సమాధానం చెప్పలేక రకరకాల పంటలు వేస్తూ అప్పుల నుండి బయట పడొచ్చులేని కష్టపడుతూ మృతుడు తన భార్యతో కలిసి వారి రక్తం ధారపోసి మరి పండించిన పంట లు ఆఖరికి గడ్డి మందు రూపంలో తన ప్రాణాలు పోతున్నాయని తెలిసిన తన మదిలో అప్పుల బాధ పంటలపై పెట్టిన పెట్టుబడులు రాక గుర్తుకొస్తూ నిద్రలేని రాత్రులు గడిపిన ఆ రైతు ఆఖరికి ప్రాణాలపై తీపి ఉన్న పంటను నమ్ముకున్న నూరేళ్ల జీవితాన్ని ఆత్మహత్య రూపంలో తన పొలంలోనే కడ తీరారు. ఈ రైతుకు న్యాయం జరగాలన్న కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని నిండు నూరేళు జీవించాల్సిన రైతు కుటుంబాలు ఆత్మహత్యలతో ప్రాణాలు విడుస్తుంటే తోటి రైతులు కూడా పంటలు పండించే విషయంలో ఏమి చేయాలో తెలియక ఆలోచనలో పడ్డారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని రైతు కుటుంబానికి భరోసాగా నిలిచి చితికిపోయిన రైతు కుటుంబం పట్ల ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న చిట్వేలు ఎస్సై వినోద్ కుమార్, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్‌గా అమరనాథరెడ్డి బాధ్యతలు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలానికి చెందిన ఎస్టియు నాయకులు గౌడుచెరువు అమరనాథరెడ్డి ఆదివారం కడప జిల్లాపరిషత్ సమా వేశం మందిరంలో జరిగిన ఎస్టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్‌గా గౌడుచెరువు అమర నాథరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎన్నుకున్న నా తోటి మిత్రులందరికీ ధన్యవాదాలు అని, ఎవరికి ఎటువంటి సమస్యఎదురైనా వారికి అండగా నిలబడి న్యాయం చేస్తానని తెలిపారు. ఇతని ఎంపిక పట్ల ములకలచెరువు మండల ఎస్టియునాయకులు శ్రీరాములు,గోవిందు రాజారెడ్డి, ఈ. రామకృష్ణ, కృష్ణారెడ్డి, రామాంజులు, శ్రీధరబాబు, ఖాదర్ వలి,నౌషాద్,ప్రభాకర్‌రెడ్డి,కట్టా రమణప్ప, రహంతుల్లా, గంగాద్రి, కొటాల రాజారెడ్డి, ఈశ్వరయ్య, శంకరప్ప, ఉమ్మడి వెంకటరమణ, రహంతుల్లా,మల్లికార్జున,భాస్కర్ రెడ్డి,కే.ఆర్ మంజులమ్మ అభినందనలు తెలిపారు.




# బిసి నాయకులు బత్తిన గంగయ్య యాదవ్ జనసేన పార్టీలో చేరిక

స్వగర్వంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే, జనసేన నాయకులు - నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ లోకి భారీగా చేరికలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో జనసేనలోకి బిసి నాయకులు బత్తిన గంగయ్య యాదవ్ ను ఘనంగా స్వాగతించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ .బీసీ నాయకుడుతో పాటుగా 200 కుటుంబాలు జనసేనలోకి భారీ చేరికలు చేరాయి. నియోజక వర్గంలో జనసేన పార్టీ బలోపేతం దిశగా మరో కీలక అడుగు పడింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీసీ నాయకుడు బత్తిన గంగన్న యాదవ్ అనుచరులు, ఆయన వర్గానికి చెందిన దాదాపు 200 కుటుంబాలు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నాయకత్వంలో జనసేన పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాజీ ఎంపీటీసీ, బీసీ నాయకుడు బత్తిన గంగన్న యాదవ్ కి పార్టీ కండువా కప్పి, కరతాళ ధ్వనుల మధ్య సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాలకు చెందిన పలువురు నాయకులను కూడా జనసేన పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పారు. మహిళా నాయకురాళ్లకు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి పగడాల వరలక్ష్మి కండువాలు వేసి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే అరవశ్రీధర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, పేదల పట్ల ఆయన చూపే ప్రేమ, సమస్యలను పరిష్క రించే నిజాయితీ నచ్చి పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికీ తాను అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వెనుకబడిన వర్గాలకు పవన్ కళ్యాణ్ దేవుడిలాంటి నాయకుడని పేర్కొంటూ, తనను రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమించడం బలహీన వర్గాల పట్ల ఆయనకుఉన్నచిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఐకమత్యంతో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలనికార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూరాబోయేరోజుల్లో చరిత్ర, వర్తమానం, భవిష్యత్తు అన్నీ జనసేన పార్టీయేనని ధీమా వ్యక్తం చేస్తూ, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసి హృదయపూర్వకంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్రతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్‌పగడాల వరలక్ష్మి పిసిఎన్ బ్రదర్స్ ,జనసేన పార్టీనాయకులు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# బురకాయలుకోటను మండల కేంద్రంగా చేయండి

మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి వినతి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని బురకాయలుకోటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, బురకాయలు కోటకు చెందిన నాయకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు మాజీ ముఖ్యమంత్రి, బిజెపినాయకులునల్లారికిరణ్‌కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆదివారం మదనపల్లిలో మాజీ ప్రధానమంత్రి దివంగత వాజ్పేయి విగ్రహా విష్కరణకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బురకాయలుకోటకు చెందిన బిజెపి, టిడిపి నాయకులతో పాటు ప్రజలు కలిశారు. 1947 సం, దేశానికి స్వాతంత్రం రాకమునుపే ఫిర్కాగా పేరుగాంచినట్లు తెలిపారు. బురకాయలకోటలో 20 పడకల ఆసుపత్రి, సహకార బ్యాంకు, రెవిన్యూ కార్యాలయం, కిలోమీటర్ సమీపంలో తుంగనగుట్ట రైల్వే స్టేషన్, 133 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్, సమీపంలో టోల్ ప్లాజా తదితర సౌకర్యాలు ఉన్నాయని, వేపూరుకోట, దేవులచెరువు,పత్తికోట, సెంట్రల్ స్కూల్ పంచాయతీలు బురకాయలకోటకు రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, బురకాయలకోటను మండల కేంద్రంగా ప్రకటించేందుకు సహకరించాలని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విన్నవించుకుంటున్నట్లు తెలిపారు. మాజీముఖ్యమంత్రికిరణ్‌కుమార్ రెడ్డిని కలిసిన వారిలో కృష్ణమూర్తి, విజయ్ కుమార్, రామకృష్ణంరాజు,ఫజులు, గోపాల్ రెడ్డి,బాబు, మహబూబ్ బాషా, చంద్రశేఖర్, ద్వారకనాథ్,కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ ఇన్సూరెన్స్‌పై ర్యాలీ



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** తపాలా శాఖ ద్వారా బీమా ఇన్సూరెన్స్ ను ప్రజల సద్విని చేసుకోవాలని పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ విజయభాస్కర్ తెలిపారు. మండల కేంద్రంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ బోనస్ వచ్చే పి ఎల్ఐతో పాటు పలు రకాల పాలసీలు ఉన్నాయని తెలియజేశారు. భద్రతతోపాటుప్రమాద బీమా వర్తిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీలై డెవలప్మెంట్ ఆఫీసర్ మున్ ఆఫ్, పి ఎల్ ఐ ఆర్గనైజర్ చంద్రమౌళి, సుండుపల్లి పోస్టుమాస్టర్ సురేష్, జి రెడ్డివారిపల్లి పోస్టల్ గణేష్, జి ఏడి ఎస్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు రామకృష్ణ నాయుడు, రఘురామరాజు, పోస్టల్ సిబ్బంది ధనుంజయ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగాఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ తెలుగుప్రజలకోసంప్రత్యేక రాష్ట్రసాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు భావితరాలకు ఆదర్శమని తెలుగువారి క్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అర్పించిన త్యాగమూర్తి అని కొనియా డారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీల నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల రాధిక, ధనశేఖర్ రెడ్డి, ప్రియాంక జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి లక్ష్మీనారాయణ, ఎంఎస్ఎస్పిఓ శివరామయ్య ,అధ్యాపకులు కృష్ణప్ప, నాగమోహన్, నోములమ్ శివ శంకర్, కళావతి, రేష్మా పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా

– టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు వెల్లడి



**రామసముద్రం,మేజర్‌న్యూస్** : ఆలయాలఅభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని టిడిపి సీనియర్ నేత,విశ్రాంత విజిలెన్స్ డీఎస్పీ సుకుమార్ బాబు పేర్కొన్నారు.రామసముద్రం మండలం,చెంబకూరు పంచాయతీ, టేకుపాలెంలో ఇటీవల నిర్మించిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం సందర్శించారు.ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ యువతీ,యువకులు రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజాసేవకు అంకితం కావాలన్నారు.తాను రెండు సంవత్సరాల క్రితం పదవి విరమణ పొందానని అప్పటి నుండి ప్రజాసేవకై గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నానన్నారు.ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ బాబులు తనకు స్ఫూర్తి అని కొనియాడారు.మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంతో కలిసి పనిచేశానన్నారు. ఆయన చిన్నతనంలో పేపర్ బాయ్‌గాపనిచేసేగొప్ప శాస్త్రవేత్తగా దేశానికి విశేషమైన సేవలు అందించారని కొనియాడారు.ఆయనను స్ఫూర్తిగా యువతీ,యువకులు ముందుకు సాగాలన్నారు.వెంకటేశ్వరస్వామిఆలయాన్ని అద్భుతంగా నిర్మించాలని,ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.వాల్మీకులు రాజకీయంగా,ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు గంపల గంగరాజు,టేకుపల్లి గ్రామస్తులు,వాల్మీకి కులబాంధవులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో 83వ దేవాలయం

మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం సున్నపురాళ్లపల్లి అరుంధతివాడలో సొంత నిధులతో నిర్మిస్తున్న 83వ దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయులు సందర్శించారు.స్థానికనియోజకవర్గంఓబులవారిపల్లిమండలం సున్నపురాళ్లపల్లి అరుంధతివాడలో అసంపూర్తిగా ఉన్న దేవాలయం గ్రామస్తులు కోరిక మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్‌రాయుడుసొంతనిధులతో నిర్మిస్తున్న 83వ దేవాలయాన్ని సోమవారం సందర్శించిజరుగుతున్ననిర్మాణాన్నిపరిశీలించారు.ఈ సందర్భంగా దేవాలయం నిర్మిస్తున్న కార్మికులతో గ్రామస్తులతో మాట్లాడి త్వరితగతిన దేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నేతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఆదినారాయణ రెడ్డి ఎన్నిక

**ఆదినారాయణ రెడ్డి ఎన్నికపై హర్షం వ్యక్తం చేసిన రాయవరం ప్రముఖులు**



**సుండుపల్లె మేజర్‌న్యూస్** : సుండుపల్లి మండలం రాయవరం గ్రామపంచాయతీ కుడుము వాండ్ల పల్లి చెందిన గడ్డం ఆదినారాయణ రెడ్డి ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈయన అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలోఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. గడ్డం ఆదినారాయణ రెడ్డి రాష్ట్రస్థాయిలో ఎస్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం రాయవరం గ్రామానికి చెందిన కృష్ణమోహన్ రెడ్డి బద్రి రమేష్, ఎక్స్ ఎంపీటీసీ రషీద్ లు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ మారు మూల ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులు ఆదినారాయణ రెడ్డిని మట్టిలో పుట్టిన మాణిక్యం అని అలాంటి వ్యక్తి రాష్ట్రస్థాయిలో అధ్యక్షులుగా ఎన్నిక కావడం మాకు,మా గ్రామ ప్రజలకు, ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు.

## బండకిందపల్లెని నూతన పంచాయతీ కేంద్రంగా ప్రకటించాలి

– జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేసిన పలువురు ప్రజలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మదనపల్లె నియోజకవర్గం,బండకిందపల్లెని నూతన పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌కి సోమవారం పలు పల్లెల్లో నివాసం ఉండే ప్రజలు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు మాట్లాడుతూ ప్రస్తుతం బండకిందపల్లె కోటవారిపల్లె పంచాయతీలో భాగంగా ఉందన్నారు.అయితే 150 మైలు నుండి బండకిందపల్లె మీదుగా కొండమీదపల్లె (పెంచుపడు పంచాయతీ), అడవిలోపల్లె, పాకలవారిపల్లి, పాలేందొన,బైరుకోన,పెద్దిరెడ్డిగారిపల్లె,గుట్టమీదపల్లి,బండకిందపల్లి,మరాటవాండ్లపల్లి,నారకవాండ్లపల్లి,చెరువుకిందపల్లి,గూటంవారిపల్లె, అల్లివంకలు (కోటవారిపల్లి) పంచాయతీ పరిధిలోకి వస్తాయని, బండకాడపల్లి కొత్తపల్లి పంచాయతీ, నాయనవారి పల్లి, ఎర్రబల్లి, బోగూటివారిపల్లి వలసపల్లి పంచాయతీ పరిధిలో పల్లెలు ఉన్నాయని,ఈ పల్లెలు అన్నింటికీ బండకిందపల్లి కేంద్రబిందువుగా ఉందన్నారు. పంచాయతీ కేంద్రం అయితే అనుకూలంగా ఉంటుం దన్నారు.ప్రస్తుతం ఉన్న పంచాయతీ కేంద్రాలుపల్లెలకుకాస్త దూరంగా ఉండడం, సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సచివాలయాలు,పంచాయతీ కేంద్రాలకు వెళ్లడానికి అనుకూలతతక్కువగా ఉందన్నారు.కావున బండ కింద పల్లిని పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందన్నారు. అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బండకిందపల్లెని పంచాయతీ కేంద్రం చేయాలని కోరారు.సుమారు 200 మంది ప్రజలు జిల్లా కేంద్రానికి వచ్చి వినతి పత్రం అందజేయడం నూతన పంచాయతీ ఆవశ్యకతకు అద్దం పడుతోందన్నారు.అదేవిధంగా 150 మైలు నుండిబండకిందపల్లెకిరహదారిఅత్యంత దుర్భరం గామారిందని,ద్విచక్రవాహనాలు,ఇతర వాహనదారులురాక పోకలకుతీవ్రఅవస్థలు పడుతున్నారన్నారు.ఇప్పటికైనాఉన్నతాధికారులుస్పందించి రహదారికిమరమ్మత్తులుచేయాలనివారు విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ సిటిజన్లకు ఉచిత ఆక్యుపంక్చర్ వైద్యపరీక్షలు

– రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ స్పష్టం చేశారు.ఆదివారం మదనపల్లె పట్టణం బెంగుళూరు రోడ్డు నందు గల జీఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంఅధ్యక్షులుడాక్టర్ మునిగోపాలకృష్ణ అధ్యక్షతన కార్యదర్శి కరుణాకర్,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్,మహిళా ఉపాధ్యక్షులు శకుంతలమ్మ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది.ప్రఖ్యాత ఆక్యుపంక్చర్ వైద్యనిపుల డాక్టర్ యమలాసుదర్శన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా డాక్టరు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ రాజగోపాలాచారికి మోకాలు నొప్పికి వైద్య చికిత్స చేశారు.వైద్య చికిత్స అనంతరం రాజగోపాలాచారి స్పందిస్తూ ముందుకంటే యిప్పుడు బాగున్నదని సంతృప్తిని వ్యక్తపరిచారు.ఈ సందర్బంగా డాక్టర్ మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ యమలా సుదర్శన్‌కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. వృద్ధాప్యంలో సీనియర్ సిటీజన్స్ ఆకు పంక్చర్ ద్వారా నొప్పులను ఏవిధంగా అధిగమించవచ్చునో అందరికి తెలియజేసిన విధానం అందరికి ఉపయోగకరంగా ఉందన్నారు.శకుంతలమ్మ మాట్లాడుతూ అవసరమైన వారందరు ఉచిత వైద్య చికిత్సలు చేయించుకోవలసిందని కోరారు.డాక్టర్ యమలా సుదర్శన్ మాట్లాడుతూ ఆక్యు పంక్చర్ విశిష్టత గురించి వివరించారు.ఈ వైద్యంలో తన చేసిన సేవలను,అనుభవాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి,ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ నాయకులు శ్రీనివాసులు,తిమ్మయ్య,ప్రొఫసర్ శ్రీనివాసులు,జయమ్మ ,ప్రేమ,సురభి హేమలత,వసంత పాల్గొన్నారు.అనంతరండాక్టర్ యమల సుదర్శనను శాలువ,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.



## పీలేరు మండలం వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా హేమంత్ నాయక్ ఎన్నిక

**పీలేరు మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం పీలేరు మండల వి.ఆర్.ఓ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని వీఆర్వోలు పెద్ద సంఖ్యలో హాజరై, ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తిచేశారు.ఈసందర్భంగాఅసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూడరేవుపల్లి గ్రామ వి.ఆర్.ఓ బుక్కే హేమంత్ నాయక్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్య క్షులుగా దొడ్డిపల్లి వి.ఆర్.ఓ బత్తల ఎల్లప్పను ఎన్నుకున్నారు.



కార్యదర్శిగా బోడుమల్లువారిపల్లి వి.ఆర్.ఓ ఆర్.సిద్ధయ్య బాధ్యతలు స్వీకరించారు. సంయుక్త కార్యదర్శిగా కాకులారంపల్లి వి.ఆర్.ఓ బండి అజయ్‌ను ఎన్నుకున్నారు.అలాగే కోశాధికారులుగా రేగల్లు వి.ఆర్.ఓ పీ.కవిత, బండ్లవంక వి.ఆర్.ఓ వి.కళ్యాణిలను ఎన్నుకున్నారు . సలహాదారుగా బాలంవారిపల్లికి వి.ఆర్.ఓ జి.నారాయణను ఎన్నుకున్నారు.సభ్యులుగా ఎస్.ఇమ్రాన్, బి.వెంకటేశ్వర, వి.రెడ్డిశేఖర, ఎం.ప్రసాద్, ఎస్.సుధాకర్, రమణయ్య,శ్రీనివాసులు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగానూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు హేమంత్ నాయక్ మాట్లాడుతూ, వి.ఆర్.ఓలసమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఉద్యోగభద్రత,హక్కులపరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే రైతుల, విద్యార్థుల సమస్యలనుగ్రామస్థాయిలోఅక్కడికక్కడే పరిష్కరిస్తామని తమ పరిధి దాటిన సమస్యలను ఎమ్మార్వో దృష్టికితీసుకువెళ్లిపరిష్కరిస్తామనిఆయన తెలిపారు.

## అద్భుత ప్రసంగంతో శభాష్ అనిపించుకున్న సాయి నిహీరా

– ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఫిదా

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : అటల్ – మోదీ సుపరిపాలన భారీ బహిరంగ సభలో తన అద్భుత ప్రసంగంతో ఆర్.సాయి నిహీరా శభాష్ అనిపించుకుంది.ఆ చిన్నారి నోటి నుంచి వచ్చిన ఆంగ్ల అక్షరాలు చూస్తే ఎవరైనా ఆశ్యర్య పోవాల్సిందే.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ముందు,వేలాది మంది జనం సమక్షంలో ఎలాంటి స్టేజీ ఫీయర్ లేకుండా తన తియ్యటి ఇంగ్లీష్ పలుకులను వినిపించే పలువురు చేత శభాష్ అనిపించుకుంది.సాయి నిహీరా మదనపల్లె పటటణం సొసైటి కలనీలో నివాసం ఉంటున్న ఎస్.సేతు,రెడ్డిరాణి మనవరాలు,ఎస్ఎస్ నిశ్చితా,ఆర్.యశ్వంత్ కుమార్తె సాయినిహీరా స్థానిక విజయభారతి పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది.ఆదివారం మదనపల్లె పట్టణంలోని టిప్పు సుల్తాన్ మైదానంలో స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయ్ శతజయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ జరిగి పెద్దఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేశారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,ఇతర ప్రముఖులు హాజరయ్యారు.ఈసభలో చిన్నారి సాయి నిహీరాకు మాట్లాడే అవకాశం కల్పించారు.ఆ చిన్నారి స్వర్గీయ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి గురించి ఏమాత్రం తత్తరపోకుండా ఇంగ్లీష్ మాట్లాడింది. ప్రధానిగా భారతదేశానికి చేసిన సేవలను తెలియబరిచింది.వాజ్ పేయి జోహార్, వందేమాతరం అని చెప్పడంతో ప్రజల నుంచి జేజేలు అందుకుంది.ఆ



చిన్నారి ప్రసంగం విని సంతోషించిన సిఎం తన దగ్గరకు పిలిపించుకొని కౌగిలించుకొన్నారు.ఈ చిన్నారిపలుకులుసభకేప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మాజీసీఎంకిరణ్‌కుమార్‌రెడ్డి,మంత్రి సత్యకుమార్ యాదవ్,భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్,బిజెపిజిల్లాఅధ్యక్షులుసాయి లోకేష్ చిన్నారి సాయి నిహీరాను ప్రత్యేకంగా అభినందించారు.

# మిట్స్‌లో ఎంబెడెడ్ సిస్టమ్స్ అంశంపై స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం

– హాజరైన సిస్టమ్స్ ట్రైనీ ఇంజనీర్ షరీఫ్ షేక్



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రికల్అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సెల్ విభాగం వారు మిట్స్ ఐ.ఎస్.టీ.ఈ స్టూడెంట్ చాప్టర్ వారి సహకారంతో ఎంబెడెడ్ సిస్టమ్స్ అంశంపై ఆరు రోజుల స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఢిల్లీకి చెందిన ఎంబెడెడ్ సిస్టమ్స్ ట్రైనీ ఇంజనీర్ షరీఫ్ షేక్,ఐలిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబెడెడ్ సిస్టమ్స్ ఆధునిక సాంకేతిక ప్రపంచంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఇవి ప్రత్యేకమైన పనులను అత్యంత వేగంగా,ఖచ్చితంగా మరియు విశ్వసనీయంగా నిర్వహించేందుకురూపొందించబడిన కంప్యూటింగ్ సిస్టమ్స్ అని అన్నారు.గృహోపకరణాలు వంటి వాషింగ్ మెషిన్‌లు,ఎయిర్ కండీషనర్లు,మైక్రోవేవ్ ఓవెన్లు నుంచి ఆటోమొబైల్ రంగంలో ఉపయో గించే ఇంజిన్ కంట్రోల్ యూనిట్లు,ఎయిర్‌బ్యాగ్ సిస్టమ్స్ వరకు ఎంబెడెడ్ సిస్టమ్స్ విస్తృతంగా వినియోగంలో ఉన్నాయి. పరిశ్రమల్లో ఆటోమేషన్, రోబోటిక్స్,ప్రాసెస్ కంట్రోల్ వంటి రంగాల్లో ఎంబెడెడ్ సిస్టమ్స్ ఉత్పాదకతను పెంచుతూ ఖర్చులను తగ్గిస్తున్నాయి. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అల్గారిథంలను నేరుగా పరికరాల్లోనే అమలు చేయడానికి అవసరమైన హార్డ్‌వేర్ – సాఫ్ట్‌వేర్ వేదికను ఎంబెడెడ్ సిస్టమ్స్ అందిస్తున్నాయి. సెన్సర్లు, మైక్రోకంట్రోలర్లు, ప్రాసెసర్లు మరియు ఎడ్జ్ కంప్యూటింగ్ సామర్థ్యాల సహాయంతో డేటాను రియల్ టైమ్‌లో సేకరించి,విశ్లేషించి,తక్షణ నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతోంది.దీంతో క్లౌడ్‌పై ఆధారపడకుండా వేగవంతమైన మరియు భద్రమైన కృత్రిమ మేధస్సు అప్లికేషన్లు అభివృద్ధి చేయవచ్చునన్నారు.అలాగే ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ),స్మార్ట్ సిటీలు,స్మార్ట్ వ్యవసాయం,స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ వంటి ఆధునిక భావనలకు ఎంబెడెడ్ సిస్టమ్స్ పునాదిగా నిలుస్తున్నాయి.ఈ కారణంగా ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై నైపుణ్యం కలిగిన ఇంజినీర్లకు పరిశ్రమల్లో విస్తృత ఉద్యోగ అవకా శాలుఉండటంతోపాటు,భవిష్యత్తు సాంకేతిక అభివృద్ధిలో ఇవి మరింత కీలకంగా మారనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఏ.వి పవన్ కుమార్,స్కిల్ డెవలప్మెంట్ సిల్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.బి తురై రాజ్,కో–ఆర్డినేటర్స్ డి.కార్తీక్, డాక్టర్ టీఎస్ బాలాజీ దామోదర్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర సభ సూపర్ సక్సెస్

– బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహా రెడ్డి హర్షం – జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : భారతరత్న,స్వర్గీయ మాజీ ప్రధాని వాజపేయి విగ్రహావిష్కరణ, బహి రంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బిజెపి జాతీయ నాయకుడు చల్లపల్లి నరసింహ రెడ్డి,ఆ పార్టీ నాయకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం స్థానిక సొసైటీ కాలనీలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అ మహానాయకుడు విగ్రహావిష్కరణ కార్యక్రమం మదనపల్లి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపో తుందని స్పష్టం చేశారు.వాజపేయి కన్న కలలను సాకారం చేయడానికి యువత,విద్యార్థులలో స్ఫూర్తిని నింపి కార్యోన్ముఖులను చేయడం జరుగు తుందని ప్రకటించారు.ఈ కార్యక్రమానికి హాజరై దిగ్విజయం చేసిన బిజెపి పార్టీ శ్రేణులు,కూటమి



పార్టీలనాయకులు, కార్యకర్తలు,ప్రజలకు ధన్యవా దాలు తెలిపారు. అనంతరం అన్నమయ్య జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి వచ్చిన బిజెపి,టిడిపి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రజలకు,మీడియా ప్రతినిధులకు భద్రతను పర్యవేక్షించిన పోలీస్ సిబ్బందికి ,ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మదనపల్లి చరిత్రలో ఈ కార్యక్రమం ఎప్పటికీ నిలిచిపోతుందని పేర్కొన్నారు.జిల్లా పార్టీ ఉపాధ్య క్షులు ఆకుల కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత దేశానికి వాజపేయి తొమ్మిదిసార్లు పార్లమెంటుకు ,రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికై ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు.ఆయన 100 సంవ త్సరాల జయంతిని పురస్కరించుకొని ప్రజలందరికీ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా అందించడం కోసం అన్నమయ్య కూడలి వద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయభారతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,బిజెపి సీనియర్ నాయకులు జెకే వర్మ,బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,బిజెపి పట్టణ అధ్యక్షులు నాగరాజు, అమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంగా రాజంపేటను ఏర్పాటు చేయాలి

మంత్రి నాదెండ్ల మనోహర్‌కి వినతి పత్రం అందజేసిన అతికారి కృష్ణ

**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం గా రాజంపేట ను ప్రకటించాలని మంత్రి నాదేండ్ల మనోహర్ కి వినతి పత్రం అందజేసినట్లు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య పుట్టి నడియాడిన,భక్త కన్నప్ప లాంటి మహా భక్తులు పుట్టిన, మరో బాద్రాద్రి అయిన, బ్రిటీష్ కాలం నుండీ గుర్తింపు పొంది అన్ని రకముల వసతులు కలిగి కూడా జిల్లా కేంద్రం పొందలేనిదౌర్భాగ్యంగత పాలకులకుల దాస్టీకానికి, పరాకాష్ట మా రాజంపేట కు పట్టిందిన్నారు. రాష్టంలోని అన్ని పార్లమెంట్ హెడ్క్వార్టర్స్ ని జిల్లా హెడ్ క్వార్టర్‌గా చేస్తామని చెప్పి మా రాజంపేట ప్రజల నోట్లో మట్టి కొట్టి వైస్సార్సీపీ వర్గానికి మేలు జరగాలని, వైస్సార్సీపీ నాయకుల ఆస్తులు విలువలు పెంచుకోవాలని, వారి రాజకీయలబ్ది కోసంరాజంపేటనుసర్వనాశనం చేసారని తెలి పారు.ప్రజల పార్టీ, మంచి ప్రభుత్వం అయిన మన కూటమి పార్టీ మేలుచేస్తుందని మా రాజంపేట ప్రజలు నమ్మకం పెట్టుని ఉన్నారని,కావున తమరు మంత్రి వర్గ ఉప కమిటీ లో మా పెద్ద అన్న లాగా ఉన్నారని, మాకు ఇప్పుడు మీరే దిక్కు అని మా ప్రజలు నమ్ముతున్నారన్నారని, కావున మా ప్రజల అర్థనాథలు మీకు తెలియజేస్తున్నా మని,మా రాజంపేట ప్రజలకు ఒక పెద్ద దిక్కులాగా మా తరుపున మన రాష్ట్రానికి తండ్రి లాంటి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,మన



రాష్ట్రానికి పెద్దన్న లాంటి మన ఉప ముఖ్య మంత్రి వర్యులు మాఅభిమాననాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్‌కితెలియజేసిమాకు మా రాజంపేట బిడ్డలకు న్యాయంచేయాలనీ చేతులుజోడించి అడుగుతు న్నాను అని మంత్రికి 10 నిముషాలు పాటు వివరించటం జరిగిందని అతికారి కృష్ణ తెలిపారు.

# దివ్యాంగుల పరికరాలు ఉచిత పంపిణీ కార్యక్రమము

**కలకడ మేజర్‌న్యూస్** : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రీయ వయో శ్రీ యోజన స్కీం కింద కలకడ మండలంలోని సచివాలయం వారిగా లబ్ధిదారులను సెలెక్ట్ చేయడం జరిగింది. కావునసంబంధితలబ్ధిదారులలిస్టు మీ సచివాల యం నందు ఎంపీడీవో, డబ్ల్యూ ఈ ఏ వారి వద్ద అందుబాటులో కలవు కావున శాంక్షన్ అయిన లబ్ధిదారులు తప్పక మీ సచివాలయం పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి పీలేరులో రేపు వెలుగు కార్యాలయం జరుగు సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరడమైనది. 1. దివ్యాం గుల పరిక రాలకు సంబంధించి. 1. హోల్డింగ్ చైర్‌వీల్స్– 32. 2.బ్యాటరీతో పనిచేసే మోటర్జెనకాల్– 5. 3. 3.చైర్ విత్ కమోడ్ –2. 4.ఫోల్డబుల్ వీల్ చైర్ స్టాండర్డ్– 1. 5వాకింగ్ స్టిక్ –2. 6. ట్రై సైకిల్ – 1. 7. టిఎల్ఎం కిట్ –1. 8.బీటెబితే హేయ్. ఏఐడీ–3 2 రాష్ట్రీయ వైయస్త్రీ యోజన స్కీం కింద కలకడ మండలంకు వచ్చిన పరికరాలు. 1. బిట్ బిట్ హెచ్. ఎయిడ్ –8 2. మోకాలు బ్రస్–3 3. సైలు కుషన్–1 4. లోకో మోటార్స్ మొత్తం –17



5. 5 మానసిక అనారోగ్యం మొత్తం–1 6 వినికిడి లోపం మొత్తం 11 కలకడ మండలానికి సంబం ధించిపై పరికరాలు వచ్చాయి లబ్ధిదారులు తప్పక రేపు జరుగు సమావేశానికి వచ్చి పరికరాలను తీసుకోవాల్సిందిగా ఎంపీడీవో మనవి.

# జిల్లా ఇంఛార్జి మంత్రి జనార్ధన్ రెడ్డిని కలిసిన రేగడి ప్రసాద్ కుమార్

మదనపల్లి జిల్లాకు శ్రీకృష్ణదేవరాయల నామకరణం చేయాలని వినతి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : నాయకులు,కార్యకర్తలతో సమావేశానికి మదనపల్లె పట్టణానికి విచ్చేసిన అన్నమయ్య జిల్లా ఇంఛార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని రాయల్ యూత్ సొసైటీ వ్యవస్థాపకులు రేగడి ప్రసాద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్రంలో 27వ జిల్లాగా ఏర్పాటైన మదనపల్లి జిల్లాకు భారతదేశ చరిత్రలో ప్రసిద్ధి గడించిన చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల నామకరణం చేయాలని కోరారు.మదనపల్లి పట్టణానికి చారిత్రాత్మక నేపథ్యం ఉందని బిటి కళాశాల,రుషివ్యాలీ, ఆరోగ్యవరం, హార్సిలీహిల్స్ వంటి ప్రసిద్ధిగాంచిన ప్రదేశాలు మదనపల్లి పరిసరాలలో ఉండడం ఈ ప్రాంత ప్రత్యేకత అన్నారు.కావున మదనపల్లి జిల్లాకు శ్రీకృష్ణదేవ రాయల నామకరణం చేస్తే ఈ ప్రాంత కీర్తి మరింత పెరుగుతుందన్నారు. అదేవిధంగా మదనపల్లె 22వ వార్డులో మౌలిక సదుపాయాల కల్పన,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు.ఇక్కడ నివసిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల నివాసాల పాత రికార్డులు పూర్తిగా దెబ్బతిన్నాయ న్నారు.కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.వీటిపై ఇన్చార్జ్ మంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి,పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని రేగడి ప్రసాద్ కుమార్ వెల్లడించారు.

# అతిగా మద్యం సేవించి వ్యక్తి మృతి..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని షాది మహల్ ఎదురుగా సత్యసాయి జిల్లా అమడగూరు మండలం, గుండు వారిపల్లికిచెందిననరసిం హులు(40) కొద్ది నెలల క్రితం ఆయన భార్య మృతి చెందడంతో మనోవేదనతో మద్యానికి బానిసై సోమవారం అతిగా మద్యం సేవించి అపస్మారక స్థితికి చేరుకు న్నాడు.స్థానికులు గమనించి 108 వాహనానికి సమాచారం అందించారు.108 సిబ్బంది స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి సిబ్బంది నిర్ధారిం చారు. సంఘటన స్థలానికి ఎస్సై నరసింహుడు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వారికి అండగా నిలవండి

– దీపక్ రెడ్డిని కోరిన తంబళ్లపల్లి టిడిపి యువ నాయకులు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ కోసం కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించి అండగా నిలవాలని టిడిపి జోనల్ – 4 ఇంచార్జ్ దీపక్ రెడ్డిని తెలుగుయువతరాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డి,ఎస్టీ సెల్‌రాజంపేట పార్లమెంట్ అధ్య క్షులు,అవికే నాయక్ తండా సర్పంచ్ నటరాజ్ నాయక్ కోరారు.సోమవారం మదనపల్లి పట్టణానికి విచ్చేసిన దీపక్ రెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో అక్రమ కేసులు,దాడులు,దౌర్జన్యాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సర్వం ధార పోయడం జరిగిందన్నారు.నియోజకవర్గంలో పార్టీ కోసం నిస్వార్ధంగా పనిచేసిన వారి సేవలను సీఎం చంద్రబాబు నాయు డు,యువ మంత్రి నారా లోకేష్ బాబుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు.త్వరలో జరగనున్న నామినేటెడ్ పదవుల్లో వారికి సముచిత స్థానం కల్పించి తగిన ప్రాధాన్యతనివ్వాలన్నారు.అదేవిధంగా తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగు దేశం పార్టీకి త్వరగా కొత్త ఇన్చార్జిని ప్రకటించి పార్టీని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# కూలీ పనులకు వెళ్తూ..కానరాని లోకాలకు

**ఆటోను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం – ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు**



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లేందుకు ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలపై విషాదం ముంచుకొచ్చింది.మండల పరిధిలోని శివపురం వాండ్లపల్లె మిట్ట వద్ద కోనంపేట–గాలివీడు ప్రధాన రహదారిపై వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఆటోను బలంగా ఢీకొనడంతో ఆవుల శారదమ్మ (45) అక్కడికక్కడే మృతి చెందింది.ఈ ఘటనలో మరో ముగ్గురు మహిళలు గాయాలపాలయ్యారు.ఎస్పై రామకృష్ణ కథనం మేరకు,గోపనపల్లె గ్రామానికి చెందిన కొందరు మహిళలు సోమవారం ఉదయం కూలీ పనుల నిమిత్తం పెద్దమండ మండలం కొటాలకు ఆటోలో బయలుదేరారు. మార్గమధ్యంలో శివపురం వాండ్లపల్లె మిట్ట వద్ద గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొనడంతో ఆవుల శంకర్ రెడ్డి భార్య శారదమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, భాగమ్మ, మల్లీశ్వరి, రాజేశ్వరి గాయాలపాలయ్యారు.స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన శారదమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు కాగా వారికి వివాహమైంది అయితే ఆమె భర్తకు కూడా ఆరోగ్య పరిస్థితులు అంతంత మాత్రమే కలవని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. భార్య మృతితో భర్త అనాథ కావల్సి వచ్చిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో గోపనపల్లె గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాజంపేటలో గల్లా సుధర్శన్‌రావుకు న్యాయవాదుల సంపూర్ణ మద్దతు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :**ప్రస్తుతఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా కొనసాగుతూ, మరోసారి బార్ కౌన్సిల్ సభ్యత్వానికి పోటీ చేస్తున్న గల్లా సుధర్శన్‌రావు సోమవారం రాజంపేట బార్ అసోసియేషన్ కార్యాల యాన్నిను సందర్శించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతు నాయుడుతో పాటు సీనియర్ న్యాయవాదులు లక్ష్మీనారాయణ, కృష్ణకుమార్, ఆనంద్ గజపతి రాజు, వెంకట సుబ్బయ్య, వెంకట స్వామి, చింతల హరీష్ కుమార్ మరియు హైకోర్టు న్యాయవాదికె.సాయిప్రతాప్ ఇతర రాజంపేట బార్ న్యాయవాదులు ఆయనకు సంపూర్ణమద్దతుప్రకటించారు.ప్రస్తుతబార్‌కౌన్సిల్‌సభ్యుడిగాగల్లా సుధర్శన్‌రావు న్యాయవాదుల సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ కోసం చేసినసేవలను ఈ సందర్భంగాన్యాయవాదులుప్రశంసించారు.భవిష్యత్తులో కూడా న్యాయవాదుల సమస్యలపరిష్కారానికిఆయననిరంతరంకృషిచేస్తారనివిశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# చూసొద్దాం రండి...అందమైన గ్రామం..అరుదైన రూపం

▪ కేవలం మూడు వీధులతో అతిపెద్ద పల్లె సీమ ▪ ఊరి మధ్యలో రామాలయం

▪ మూడు వీధుల ముంగిట శివాలయం ▪ ప్రకృతి మాత ఒడిలో బహు చక్కటి రూపం



**చిట్వేలి, మేజర్ న్యూస్** : చూసే కనులుండాలే గాని ఈ చరాచర సృష్టి కాదా ఓ అద్భుతం..? సృష్టిలోనిజీవరాసుల మనుగడకు మూలాధారమైన పంచభూతాలు అద్భుతం. మంత్రముగ్ధులను చేసే ఈ ప్రకృతి రమణీయత చూపారులకు ఓ అద్భుతం. చూసే వెసులుబాటు ఉండాలే గాని భూమిపై కనిపించే ప్రతి ప్రదేశం, అందులోని ప్రతి వస్తువు చిత్ర విచిత్రం. అందులోనూ కొంచెం మనసుపెట్టిపరిశీలించగలిగితే.. మనకు కనిపించే వాటిలో కొన్ని "ఎవరో.. ఎప్పుడో.. ఎందుకో.." తయారు చేసి పెట్టినట్టుగా తాత్వికత కనిపిస్తుంది. మరికొన్నింటి భౌతిక రూపం మానవాళికి ఓ చక్కటి సందేశాన్నిస్తుంది. ఇంకా అరుదుగా కనిపించే కొన్ని ప్రదేశాలు మనల్ని మైమరపింప జేస్తాయి. కొంచెం లోతుగా పరిశీలిస్తే... అవి దైవికంగా కూడా కనిపిస్తాయి. అలాంటి వాటిలో ఒకటి అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంలోని రాజుకుంట గ్రామం. మండలానికి ఉత్తర దిశన సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఆ గ్రామం ఉంటుంది. మండలంలో ఉన్న అతిపెద్ద గ్రామాలలో అది కూడా ఒకటి. ఉత్తరం, పడమర దిక్కులలో ఎత్తైన పర్వతాలు, తూర్పు వైపున చెరువు, అలాగే దక్షిణం వైపున గ్రామంలోకి వెళ్లే రహదారికలిగిఅందంగా తీర్చిదిద్దినట్లు ఉంటుంది. అడవితల్లిఅందాలతోనూ,గంగాదేవి పరవళ్ళతోనూ చూపరులను కట్టిపడేస్తుంది. అంతేకాదు గ్రామ భౌతిక రూపం దైవ స్వరూపంగా కనిపించడం విశేషం. గ్రామం మధ్యలో (నడివీధిలో) రామాల యం, దేవునికి మూడు నామాలు పెట్టినట్లు ఆ మూడు వీధులతోలోనే అంతపెద్ద గ్రామం ఒదిగిపోయిచాలాచక్కగా కనిపిస్తుంది. ఐకమత్యం, పరోపకారం లాంటి సుగుణాలతో రాజుగుంట, గ్రామంమండలానికి తలమానికంగానూ, మండల సిగలో అందాల నగగానూ విరాజిల్లుతోంది. రాజుకుంట గ్రామం నియోజకవర్గానికి ఉత్తరం దిశలో ఉండటంతో రాజకీయ నాయకులు కూడా సెంటిమెంటుగా భావించి ఎన్నికలలో తమ పార్టీ ప్రచారాలనుఈగ్రామం నుంచే ప్రారంభిస్తుండటం



విశేషం. యోగివేమన ,నడయాడిన ప్రాంతం..? అలాగే రాజుకుంట గ్రామానికి తూర్పు, ఉత్తరం ఈశాన్య దిశలో జడల మారయ్య మర్రిమాను ఉంటుంది. ఈ వృక్షం కింద యోగి వేమన కూడా తపస్సు చేసినట్లు చెబుతారు. ఈ మహా వృక్ష్యం విస్తీర్ణంలో అనంతపురంలో వుండే తిమ్మమ్మ మర్రిమాను, మహబూబ్ నగర్లో ఉండే పిల్లలమర్రి తర్వాత మూడవ స్థానంలో ఉంటుందని పర్యాటకులు చెబుతారు. ఆ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా చేస్తే పల్లె పచ్చదనంతో పాటు అడవి తల్లి గాలులు కోయిల కిలకిల రాగాలు నడుమ పర్యాటకులకు అల్లదకరంగా ఉంటుంది.

# కురబలకోట మండలంలో పెచ్చుమీరుతున్న గంజాయి

**మామూళ్లమత్తులో ముడివేడు పోలీసులు**

**కురబలకోట, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎక్కడా లేనివిధంగా కురబలకోట మండలంలో గంజాయి అమ్మకాలు పెచ్చుమీరిపోతున్నాయి.దీనికి కారణం ముడివేడు పోలీసుల మామూళ్ల బాగోతమేనని ప్రజలు వాపోతున్నారు. మండలంలో మూడు ఇంజనీరింగ్ కళాశాలలు ఉండడంతో గంజాయి వ్యాపారాలు మూడుపువ్వులు,ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. ఎక్కడెక్కడి నుంచో తెప్పించి ఇక్కడ అమ్ముతున్నట్లు పోలీసులే నిర్ధారించారు. గత నెలరోజుల్లోనే సుమారు 40 మంది గంజాయి వ్యాపారులను పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు.అయితే చిన్న చితక వ్యాపారులు,తాగేవారిని తప్ప బడా వ్యాపారులను పట్టించుకోవడం లేదని అంటున్నారు.ఓ పోలీసు రింగుమాస్టర్గా వ్యవహరిస్తూ వారినుండి మామూళ్లు తీసుకొని వదిలేస్తున్నారని పట్టుబడినవారే బహిరంగంగా విమర్శిస్తున్నారు.పోలీసులే మూడు పంచాయతీలు ఆరు సెట్టిల్ మెంట్లుగా వ్యవహరిస్తూ పట్టుబడినవారిలో నేరస్తుడా కాదా అన్న విషయం పక్కన పెట్టి ఎంత చెల్లించారన్న దాన్ని బట్టి వదిలేస్తున్నారని వారంటున్నారు. అదే పోలీసు ఎమన్నా ప్రశ్నిస్తే మేము పోలీసులం ఏమన్నా చెయ్యగలం మీదగ్గర గంజాయి లేకపోయినా మాదగ్గరున్నది పెట్టి మిమ్ములను నేరస్తుడిగా చూపుతామని బెదిరిస్తుండడం విశేషం.దీంతో సామాన్యులు ఆపోలీసు అంటేనే భయభ్రఅంతులకు గురవుతున్నారు. ఈ పోలీసు వ్యవహారంతో అసలు నేరస్తులు పెద్దమనుషులుగా చలామణి అవుతూ ప్రశ్నించినవారు నేరస్తులవుతున్నారని ప్రజలు వాపోతున్నారు.ఏది ఏమైనా కురబలకోట మండలంలో జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా గంజాయి బ్యాచ్ పెట్రేగిపోతుందంటే ముడివేడు పోలీసుల మామూళ్ల ఉదాసీనతే అని పట్టుబడిన వారు బహిరంగంగా చెప్పుకోవడం విశేషంగా ఉంటోంది.

# ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలి

**తెలుగు దేశం పార్టీ అధినేత సీఎం చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం – ఒంటిమిట్ట జడ్పీటిసి ముద్దు కృష్ణారెడ్డి**

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** జిల్లా పునర్విభజనలో ఒంటిమిట్ట మండలాన్ని రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాలో చేర్చే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ, ఒంటిమిట్ట మండల ప్రజల అభ్యర్థనలను గౌరవించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జడ్పీటీసీ అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి వినతిపత్రం సమర్పించారు.ప్రభుత్వం విడుదల చేసిన తాజా జిల్లా పునర్విభజన గెజిట్ ప్రకారం ఒంటిమిట్ట మండలాన్ని అన్నమయ్య జిల్లాలో కలపాలన్న ప్రతిపాదనలపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని ఆయన పేర్కొన్నారు. చరిత్రాత్మక, సాంస్కృతిక, పరిపాలనా అనుబంధాలు పూర్తిగా కడప జిల్లాతోనే ఉన్నాయని, అందువల్ల ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలని కోరారు. ప్రధాన అభ్యర్థనలు:ఒంటిమిట్ట మండలాన్ని కడప జిల్లాలోనే కొనసాగించాలి.అది సాధ్యం కాకపోతే రాజంపేటను జిల్లా కేంద్రంగా చేసి ఒంటిమిట్టను అన్నమయ్యజిల్లాలోఉంచాలి.రాయచోటి కేంద్రంగా చేస్తే ఒంటిమిట్టకు తీవ్రమైన అసౌకర్యం ఏర్పడుతుందని, ఒంటిమిట్ట–రాయచోటి దూరం 102 కిలోమీటర్లకు పైగా ఉండటంతో పాటు ప్రత్యక్ష బస్సుసౌకర్యంకూడాలేదని తెలిపారు. రాజంపేట–ఒంటిమిట్ట దూరం సుమారు 25 కి.మీ మాత్రమేనని, రవాణా సౌకర్యాలు సులభంగా ఉన్నాయని వివరించారు. రాష్ట్ర అధికారిక శ్రీరామాలయంగా గుర్తింపు పొందిన ఒంటిమిట్ట కోదండ రామాలయం బ్రహ్మోత్సవాల నిర్వహణ పూర్తిగా కడపపై ఆధారపడి ఉందని గుర్తు చేశారు. రాయచోటి వైపు ప్రజలకు ఎలాంటి పరిపాలనా



అనుబంధంలేదని,ఈమార్పును ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు. ఒంటమిట్ట మండల ప్రజల ఆకాంక్షలను గౌరవించి తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని జడ్పీటీసీ అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి కోరారు.

# ఋషి ఎలక్ట్రికల్ బైక్ షోరూమ్ ప్రారంభం

**టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు**

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మండలం కేంద్రంలోని అగ్రహారంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు పెద్దబలిజపల్లికి చెందిన ఋషి నూతనంగా ఋషి ఎలక్ట్రికల్ బైక్ షోరూమును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బైక్ లను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు సుబ్బరామయ్య, జనసేన నాయకులు రాజా, వెంకటయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలి

**- అన్నమయ్య జిల్లాలో కలపాల్సి వస్తే రాజంపేటనే జిల్లా కేంద్రం చేయాలి - రిలే నిరాహార దీక్షల డిమాండ్ - పదో రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు**



**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనేకొనసాగించాలని, రాయచోటి కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాలో కలపవద్దని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పదో రోజుకు చేరుకున్నాయి. ప్రజల ఆకాంక్షలు, భౌగోళిక అనుసంధానం, పరిపాలనా సౌలభ్యాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలన్న ఉద్దేశంతో ఈ దీక్షలు శాంతియుతంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. రిలే నిరాహార దీక్షలో మీనిగ వెంకటరమణ, పందేటి సురేష్ రాజు, నంది మండలం శంకర్రాజు, కే. ప్రసాద్, రాజా, సిద్దయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, చౌడయ్య, చంద్రపాల్, పెద్ద వెంకటయ్య, చెన్నయ్య లు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. వీరు మాట్లాడుతూ"ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలకు కడప జిల్లాతో చారిత్రకంగా, పరిపాలనాపరంగా గట్టి అనుసంధానం ఉంది. ప్రజల అవసరాలు, రాకపోకల సౌలభ్యం దృష్ట్యా ఈ మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించడం ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఉంటుంది. భవిష్యత్తులో అన్నమయ్య జిల్లాలో కలపవలసిన పరిస్థితి ఏర్పడితే, ప్రజలకు సౌలభ్యంగా ఉండేలా రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం," అని తెలిపారు.

శాంతియుతంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు : ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ అభిప్రాయాలను తెలియజేస్తూ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. మండలాల ప్రజల భావోద్వేగాలు, వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు తెలియజేయడమే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ దీక్షలకు జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి , గజ్జల నరసింహారెడ్డి, బొబ్బిలి రాయుడు,రామదాసు, గంగిరెడ్డి, ఎస్వి రమణ, తుమ్మలకుంట్ల ఈశ్వరయ్య, శివారెడ్డి, కట్టా సుబ్బ రాయుడు, గజ్జల శ్రీను, మౌలాలి,వీరాంజనేయరెడ్డి, శరత్ రెడ్డి ,లక్ష్మిరెడ్డి, సాలాబాద్ లక్ష్మీరెడ్డి వెంకటేశు , ఐవారయ్య, శీను, మధు ,గజ్జల శ్రీనివాస్ రెడ్డి, కే సుబ్బరాయుడు ,రామసుబ్బయ్య, మౌలాలి ,వెంకటయ్య, మాడా వెంకటసుబ్బయ్య, సి పెంచలయ్య, ఎం. నరసింహులు, హాజ్మతుల్ల. తెలుగుదేశంపార్టీసీనియర్ నాయకుడు ట్రాన్సారం శీను. కత్తి చంద్ర. బిజెపి మాజీ మండల అధ్యక్షుడు శివరాజు బాలరాజు. తదితరులు సంఘీభావం ప్రకటించారు. దీక్షలో పాల్గొన్నవారిని పరామర్శించి, ప్రజాభిప్రాయాన్ని శాంతియుతంగా తెలియజేస్తున్న తీరును అభినందించారు.

ప్రజల మద్దతుతో కొనసాగుతున్న ఉద్యమం : దీక్షా శిబిరానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని సంఘీభావం తెలియ జేశారు. ప్రజలకు అనుకూలం గా నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వం సాను కూలంగా పరిశీలిస్తుందనే ఆశాభావాన్ని నాయకులు వ్యక్తం చేశారు.

# త్యాగధనుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

**- బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతనసోమవారంఅమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలించే కాలంలోనే ఆంధ్ర ప్రాంతము మద్రాస్ ప్రెసిడెంట్లు ఒక భాగంగా పాలన చేయబడుతూ ఉండేదని,స్వాతంత్ర పోరాటంలో అనేకమంది సమరయోధులు దేశ స్వాతంత్రం కోసమే కాకుండా రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం ప్రారంభించారు.అందులో ముఖ్యంగా స్వాతంత్ర సమరయోధుడయిన గాంధీ శిష్యుడైన పొట్టి శ్రీరాములు 19 అక్టోబర్ 1952లో ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, చివరకు 15 డిసెంబర్ 1952లో పరమవాదించడం జరిగిందన్నారు.ఆయన త్యాగంతో 1953లో అక్టోబర్ 1వ తారీఖున 11 జిల్లాలతో ఆంధ్రరాష్ట్ర ఏర్పాటును స్వతంత్ర భారత ప్రభుత్వం ప్రకటించిందిన్నారు.ఇందులో భాగంగా ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పోరాడిన సమరయోధులపై వ్యాసవకృత్వ క్విజ్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రిన్సిపాల్ చేతులు మీదుగా అందజేశారు.అధ్యాపకులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ,మాతృభాష పట్ల ప్రేమ గౌరవం ఉండాలని మాతృభాష ద్వారా విద్యాబోధన కొనసాగించాలని వేదిక ద్వారా ప్రభుత్వానికి విజ్ఞాపన అందించారు.అమరజీవిపైఅనేకమంది అనర్గళంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడుతాళంబేడుసాయిశంకర్ రెడ్డి,ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి,ఇతర అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# చైతన్య సంస్థలో శ్రీపొట్టి శ్రీరాములు,వల్లభాయ్ పటేల్ వర్ధంతి




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి ఆధ్వర్యంలో ఆంధ్ర పిత అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి మరియు ఉక్కుమనిషి ఇండియన్ బిస్మార్క్ భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ మరియు ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కవితా రాణి మాట్లాడుతూ భారత తొలి హోం శాఖ మంత్రి భారత తొలి ఉప ప్రధాని ప్రాథమిక హక్కుల చైర్మనుగా పనిచేసి స్వాతంత్ర సమర యోధుడిగా స్వాతంత్రఅనంతరందేశంలోనిఅనేక సంస్థానాలను భారతదేశంలో కలపడానికి ఎంతోగానో కృషి చేసిన మహనీయుడు భారతరత్న మన సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు.ఆంధ్ర పితామహుడుగా అమరజీవి పొట్టి శ్రీరాములు జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాలలో పోరాడి తెలుగు వారిపై తమిళుల నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార దీక్షను చేస్తూ దీక్షలోనే అమరుడైన మన అమరజీవిపొట్టిశ్రీరాములుస్మరిస్తూ ఆయన జ్ఞాపకార్థం ఆంధ్ర రాష్ట్రంలో నెల్లూరు జిల్లాకు శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లాగాపిలుచుకుం టున్నామన్నారు.ఆయన ఆంధ్ర రాష్ట్ర కోసం పోరాడిన ఆయన జీవితం పట్టుదల నేటి తరం పిల్లలకు స్ఫూర్తిదాయకమన్నారు.ఐక్యత కోసం ఒకరు,ప్రాంతీయ ప్రత్యేకత కోసం మరొకరు తమ జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిం చుకుంటూ వారి అడుగుజాడల్లో నడవడం నేటి భావి భారతీయుల కర్తవ్యమని తెలియజేశారు. చిన్నారులు పొట్టి శ్రీరాములుసర్దార్ వల్లభాయ్‌పటేల్ ఉపన్యాసాలు ఇచ్చిబహుమతులు సాధించారు.ఈ కార్యక్రమంలో ముత్తుఆంగ్లమాధ్యమ ఉపాధ్యాయులు వై.జనార్ధన్, సి.ఆర్‌రెడ్డి ప్రసన్న, పి.సుప్రజ, డి.నేత్ర, టి.భార్గవి, ఎస్.భారతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయచోటిలో కోటి సంతకాల సేకరణ పత్రాల తరలింపు మహార్యాలీ

- కదం తొక్కిన వైఎస్సార్సీపీ శ్రేణులు
- నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో పాల్గొన్న మదనపల్లె నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలు కూటమి ప్రభుత్వం ప్రయివేటుపరం చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల ప్రజాఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది.ఈ ఉద్యమానికి అన్నివర్గాల ప్రజలు మద్దతు తెలిపారు.అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నుంచి వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయానికి కోటి సంతకాల పత్రాలను తరలించే కార్యక్రమంలో భాగంగా రాయచోటిలో మహార్యాలీ జరిగింది.ఈ ర్యాలీ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు,వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు.జగనన్న అదేశిస్తే తగ్గేదేలే అంటూ యువత కదం తొక్కారు. ముఖ్యనేతలు శ్రీకాంత్ రెడ్డి,అమరనాథ్ రెడ్డి,శ్రీనివాసులు,ద్వారకనాథ్ రెడ్డి,రామచంద్రారెడ్డి,నిసార్ అహ్మద్,సురేష్ బాబు,రమేష్ యాదవ్ లకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి తలపెట్టిన ప్రజా ఉద్యమానికి జిల్లా కేంద్రం రాయచోటికి ప్రజలు భారీగా తరలివచ్చారు.రాయచోటిలో వైఎస్ఆర్సిపి శ్రేణులు శివాలయం వద్దకు చేరుకున్నారు.వైఎస్ఆర్ సిపి జేండాలతో రాయచోటి పట్టణం నీలిరంగులో మారిపోయింది.జగన్ కోసం,ఆయన ఆదేశాల కోసం కార్యకర్తలు తగ్గేదేలే అంటున్నారు.అన్మమయ్య జిల్లాలో కోటి సంతకాలసేకరణసూపర్‌సక్సెస్‌అయ్యింది.కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాయచోటిలో నినాదాలు హోరెత్తాయి.మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ అపాలంటూ ప్రజలు కదం తోక్కారు.ప్రేదప్రజలకు అండ వై.ఎస్ జగన్, కార్పోరేట్లకు అండ చంద్రబాబు ఏద్దేవా చేస్తూ నినాదాలు చేశారు.సిఎం డౌన్,డౌన్ అంటూ కూడ నినాదాలు చేశారు.జగన్మోహన్ రెడ్డి తీసుకోచ్చిన మెడికల్ కాలేజీలు పెదప్రజలకు,పేద విద్యార్థులకు చెందా లంటూ ప్రజలు కదలారు.చిత్తూరు - కర్నూలు జాతీయ రహదారిలో శివాలయం నుంచి నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ కోనసాగింది.అనంతరం జెండా ఉపి తాడేపల్లెకు కోటి సంతకాల పత్రాలను జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి, ఎమ్మెల్సి రమేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు, ఇన్చార్జ్ నిసార్ అహ్మద్,అనూష రెడ్డి,పరిశీలకులు సురేష్ బాబు సాగనంపారు.తాడేపల్లి కు చేరిన అనంతరం డిసెంబర్ 18న సాయంత్రం నాలుగు గంటలకు కోటి సంతకాల విజ్ఞప్తులను మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి నుండి మునిసిపల్ చైర్ పర్సన్ వి. మనూజా రెడ్డి,లియాఖత్ అలీఖాన్,షేక్ ఇర్ఫాన్,దండు కరుణాకర్ రెడ్డి, ఎంపిపి రెడ్డెమ్మ,శీలం రమేష్,మండల ప్రత్యేక ఆహ్వానితులు వెలుగు చంద్ర, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఈశ్వర్ నాయక్,పాల్ చంద్రశేఖర్,కొత్తపల్లె మహేష్ బాబు,హబీబ్,నరసింహులు నాయుడు,చెన్నకృష్ణ,మహబూబ్ బాషా,శారదా రెడ్డి,లలితా రెడ్డి,వినుతా భాయి,నాగమణి,మంజుల తదితరులు పాల్గొన్నారు.



# ఇంగ్లాండడు ఘనంగా మాజీ సీఎం జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు

– అల్లూరి సాంబశివా రెడ్డి ఆధ్వర్యంలో మిన్నంటిన సంబరాలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : ఇంగ్లాండ్ దేశం,కోవెంట్రీ నగరంలో యూకే ఎన్ఆర్ఐ వింగ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్సీపీ అధినేత వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి (జగనన్న) ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వైకాపా అనుబంధ విభాగాల కో – ఆర్డినేటర్ అల్లూరి సాంబశివా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. యూకే ఎన్ఆఐ అధ్యక్షులు డాక్టర్ చింతా ప్రదీప్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శిబి.వి.ఆర్.మోహన్,ఇతర ఎన్ఆర్ఐ ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జగనన్న జన్మదిన వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ఏపీలో ప్రజలకు ప్రజారంజకమైన పాలన అందించారని,నవరత్నాలు సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట ఆనందం నింపారన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్నిపుణికి పుచ్చుకొని,వైసిపీని అద్భుతంగా నడిపిస్తున్నారని కొనియాడారు.2029 ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.2029అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి,



ముఖ్యమంత్రి పదవిని జగనన్నకి బహుమతిగా అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల యూకే ఎన్ఆర్ఐ విభాగానికి ఉన్న అచంచల నిబద్ధతను ప్రతిబింబించిందని ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి బి.వి.ఆర్.మోహన్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున వైసీపీ ఎన్ఆర్ఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ఇంఛార్జి మంత్రిని కలిసిన పెద్దమండ్యం టిడిపి నాయకులు



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిమిత్తం మదనపల్లి పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి,టిడిపి జోనల్ – 4 ఇంచార్జ్ దీపక్ రెడ్డిలను పెద్దమండ్యం టిడిపి మండలాధ్యక్షుడు జిట్టా వెంకటరమణ (బిల్డర్ రమణ) ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో ప్రస్తుత పరిస్థితులను మంత్రికి వివరించడం జరిగిందన్నారు.టిడిపి నూతన కమిటీలు మరియు నామినేటెడ్ పదవులలో పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన వారికి అవకాశం కల్పించాలని కోరారు.మండలంలో పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నామని,సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేస్తున్నామని వివరించామన్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గానికి సమర్థవంతమైన ఇన్చార్జిని నియమించి టిడిపి నాయకులు,కార్యకర్తలకు భరోసా కల్పించాలని కోరడం జరిగిందన్నారు.దీనిపై మంత్రి స్పందిస్తూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిక్కా మధుకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన కార్మికుల ఎర్రజెండా

– సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు జెండాను కార్మికులు ఆవిష్కరించారు.సోమవారం మదనపల్లె పట్టణంలో వివిధ ప్రాంతాల్లో సిఐటియు కార్మికుల ఎర్రజెండా రెపరెపలాడింది.మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు ఎర్రజెండా ఎగురవేశారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్లకు,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు నిరంతరం కృషి చేస్తుందని వెల్లడించారు.కార్మిక హక్కుల కోసం,కార్మిక చట్టాలు కోసం దేశ వ్యాప్తంగా పోరాడిన చరిత్ర కలిగిన సంఘమన్నారు.ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులు,చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం కార్మిక కోడ్లుగా మార్చి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తున్నారన్నారు.కార్మిక చట్టాలు కాపాడుకోవడం కోసం,రాష్ట్రానికి ఆర్థిక ప్రధాన వనరుగా ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు.దీనిని ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామన్నారు.మహాసభల్లో కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం,ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం కాకుండా,అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని తీర్మానం చేయనున్నారన్నారు.



అదే విధంగా జనవరి 4న విశాఖ బీచ్ లో లక్షలాది మంది కార్మికులతో జరిగే బహిరంగ సభకు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ,నాయకులు రామకృష్ణ, రాజు,గోపాల్,కృష్ణప్ప,శ్రీరాములు,రామచంద్ర,ఈశ్వరమ్మ,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి 18 కోట్లు మంజూరు

– అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి వెల్లడి – మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలసమావేశంలోపాల్గొనేందుకు సోమవారం మదనపల్లెకి విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా మంత్రికి స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా శాలువా,పూలమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం 18 కోట్ల రూపాయలు నిధులను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.వారంలో పనులను ప్రారంభించే విధంగాచర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. మదనపల్లి పట్టణంలోని సిటిఎం రోడ్డు అభివృద్ధికోసం3కోట్ల రూపాయలు, మదనపల్లి – రామసముద్రం రోడ్డు నిర్మాణం కోసం 6 కోట్ల రూపాయలు,మదనపల్లి నిమ్మ నపల్లి రోడ్డుకోసం4.5కోట్లుమదనపల్లి నియోజకవర్గంలోరోడ్లనిర్మాణలకోసం 18 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం



పెద్దపీటవేస్తోందనిస్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బిఈఈ అరవింద దేవి, గౌస్అజామ్, తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 17న ఉచిత సహాయ జీవన పరికరాల పంపిణీ

– వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దివ్యాంగులు మరియు వయోవృద్ధులకు ఈ ఏడాది ఆగష్టు నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు కృత్రిమ పరికరాల శిబిరాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో పరికరాల కోసం అప్లై చేసుకున్న దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు ఈ నెల 17వ తేదీ అనగా (బుధవారం)అలింకోప్రభుత్వసహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమనికి మదనపల్లి సబ్–కలెక్టర్ చల్లా కళ్యాణి, శాశనసభ్యులు షాజహాన్ బాషా, అన్నమయ్య జిల్లా వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్ మరియు వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు ఉచిత సహాయ జీవన పరికరాల పంపిణి నిర్వహిస్తారని వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాలలో వీల్ చైర్స్,ట్రై సైకిల్స్, వాకింగ్ స్టిక్స్,చేతి కర్రలు, హియరింగ్ హెడ్స్, కృత్రిమ అవయవాలు వంటి అనేక పరికరాలు దివ్యాంగులకు,వయో వృద్ధులకు అందజేయడం జరుగుతుందని,అదేవిదంగాపంపిణి కార్యక్రమానికి



వచ్చేటువంటి ప్రతి యొక్క దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఆధార్ కార్డును తీసుకొని 17వ తేదీ,బుధవారం ఉదయం 7:30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తరలిరావాలన్నారు.ఈ అవకాశాన్నివయోవృద్ధులు,దివ్యాంగులు సద్వినియోగంచేసుకోవాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి వెలుగు సిబ్బంది హాజరవుతారన్నారు.